ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీలో రోడ్డు ఊడుస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, జూలై 19 : ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించి ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకోవాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఆమె పరిసరాలను శుభ్రం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాహేర్‌పాషా, ప్రిన్సిపాల్ ప్రవళిక, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శివప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేశ్, స్టాఫ్ నర్స్ సుజాత, నాగసుధ, పీఈటీలు మౌనిక, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందాం

- కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

నేరేడుచర్ల, జూలై 19 : కలిసికట్టుగా నేరేడుచర్ల మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. 2024-25 సంవత్సరానికి గాను మున్సిపాలిటీలో రూ.49 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా సభ్యులందరూ అమోదించినట్లు తెలిపారు. గతంలో రూ.15 కోట్లతో చేపట్టిన పనుల నిధులు రాక అభివృద్ధి నిలిచిపోయిందని మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు మున్సిపల్ చైర్మన్, అధికారులు పరిష్కార మార్గం చూపారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు కమిషనర్ అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. సమావేశంలో వైస్ చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, సులోచన, భాష, కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, షహనాజ్, తాళ్లూరి సాయి, కొదమగుండ్ల సరిత, బానోతు లలిత, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, వేమూరి నాగవేణి, మిషన్ భగీరథ ఏఈ శ్రీనాథ్, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, టౌన్‌ప్లానింగ్ అధికారి సోమయ్య, ఏఈ స్వాతి, అకౌంటెంట్ శారద తదితరులున్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కు అందిస్తున్న తాసీల్దార్ మంగా రాథోడ్

మఠంపల్లి, జూలై 19 : మండల వ్యాప్తంగా 30 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను తాసీల్దార్ మంగా రాథోడ్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు రూ.33.3లక్షల విలువైన 30 చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ బాలరాజు, జూనియర్ అసిస్టెంట్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ లక్ష్మీ ప్రసన్న

నడిగూడెం : విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ లక్ష్మీ ప్రసన్న

నడిగూడెం, జూలై 19 : విద్యార్థులు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ లక్ష్మీ ప్రసన్న అన్నారు. నడిగూడెం గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఆమె ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, కృష్ణమూర్తి, రాధా, మహేశ్వరి, వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : డాక్టర్ ఆశ్రితారెడ్డి

నూతనకల్, జూలై 19 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి ఆశ్రితారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ సూపర్‌వైజర్లు తారమ్మ, మాణిక్యమ్మ, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, అనుముల రవీందర్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా యొక్క క్రయింటు అయిన సేక్ మోహిన, భర్త ఇమాం భాసీం, నివాసం కోదాడ టౌన్ & మండలం, సూర్యాపేట జిల్లా గారి నుండి సంజాయిషీ పొంది సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా.

నా క్రయింటు ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని విక్రయ రిజిస్ట్రార్ దస్తావేజు నెం.8354/2022 ద్వారా 1) నూతళ్ళ రవికుమార్, తండ్రి (లేటు) సుబ్రహ్మణ్యం, 2) యదవెల్లి నవీన్, తండ్రి (లేటు) శ్రీనివాస్ గార్ల నుండి కొనుగోలు చేసి ఆనాటి నుండి తమ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు కలిగి యున్నారు. ఇట్టి ఒరిజినల్ దస్తావేజు నెంబరు 8354/2022 దస్తావేజుకు మూలాధారమైన ఒరిజినల్ లింకుదస్తావేజు నెంబర్లు 10088/2018, 10087/2018, 7141/2018, 4327/2015 వీటిలో నుండి 7141/2018, 4327/2015 కోదాడలో జిరాక్సు తీసుకునే సమయంలో పోయినవి. ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్స్‌కు ఎంత వెతికినను లభించలేదు. ఇట్టి దస్తావేజును నా క్రయింటు అయిన సేక్ మోహిన, భర్త ఇమాం భాసీం గారు ఏదేనా బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకు గాని, వ్యక్తులకు గానీ, లీజు గాని ఏ విధమైన తాకట్టు గాని, కుదువ పెట్టడం గాని చేసియుండలేదు. ఇట్టి ఆస్తిని తనఖాయుంచి నా క్రయింటు ప్రభుత్వ లేదా ప్రయివేటు బ్యాంకులో లేదా ఇతర ఫైనాన్సు కంపెనీల నుంచి లోను తీసుకోదలచినారు. ఇట్టి దస్తావేజుల ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సంక్రమించియున్న పక్షములో ఈ క్రింద తెలిపిన చిరునామాకి సంబంధిత ఆధార పత్రాలతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేది నుండి (7) రోజులలో తెలుపకోనగలరు. దరిమిలా వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్రయింటును ఏవిధముగా కూడా బాధ్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేవలసిన చిరునామా.

(షెడ్యూల్ ఆస్తి)

నల్లగొండ జిల్లా రిజిస్ట్రార్ గారి అజ్మాయిషికి లోనై యుండి కోదాడ సబ్-రిజిస్ట్రార్ గారి కార్యాలయాధికార పరిధిలో గల కోదాడ మునిసిపాలిటీ, కోదాడ రెవిన్యూ మండలంలోని సర్వే నెం.806 మిం.లె భాకు నెం.5, ఇంటి నెం.5-6 దాఖలా ఆర్.సి.సి. ఇల్లు కరంట్ వోరా వసతుల యుక్తముగా సెటిల్‌మెంట్ విస్తీర్ణం చ.గ.90 లకు సరైన 75.24లకు హద్దులు: **తూర్పు:** షేక్ మస్తాన్ గారి ఇల్లు, **దక్షిణం:** ఇతరుల ఇల్లు, **పశ్చిమం:** దారి, **ఉత్తరం:** మునిసిపాలిటీ రోడ్డు

సం/- నాగుబండి కృష్ణమూర్తి, అడ్వకేట్
ఇం.నెం.3-199/1/సి, పద్మిక్ క్లబ్ ఎదురుగా, నయానగర్, కోదాడ-508206
సూర్యాపేట, జిల్లా, సెల్ నెం.9848256389

నేరేడుచర్ల విద్యార్థినికి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు

నేరేడుచర్ల, జూలై 19 : పట్టణంలోని శ్రీవాణి పాఠశాలలో చదివిన చందా లక్ష్మీప్రియ 2024 ఏడాదికి గాను బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిందని కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి తెలిపారు. పదో తరగతిలో 10 జీపీఏ సాధించి బాసరలో ఆరేండ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్‌కు అర్హత సాధించడంపై ఆయన, ఉపాధ్యాయులు శుక్రవారం లక్ష్మీప్రియను అభినందించారు.

లక్ష్మీప్రియను అభినందిస్తున్న శ్రీవాణి స్కూల్ కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు వెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | పోచంపల్లి: 9182777638

హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

చింతలపాలెం : పంప్ హౌజ్ నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జూలై 19 : వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, చికిత్సనందించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. వైద్యాధికారులు తమ పరిధిలోని వసతి గృహాలు, గురుకుల పాఠశాలలను సందర్శించి వైద్య పరీక్షలు చేయాలన్నారు. వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పీహెచ్‌సీల ఆవరణలో ఔషధ మొక్కలు పెంచాలని కోరారు. ప్రైవేటు దవాఖానల్లో కావాలని సిజేరియన్ చేస్తే కఠిన చర్యలు తప్పవని, అలాంటి ఆసుపత్రుల అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. లింగనిర్ధారణ పరీక్షలు చేసి, అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కోటి రత్నం, డాక్టర్ నాజియా, అంజయ్య పాల్గొన్నారు.

ముక్త్యాల కెనాల్‌కు భూ సేకరణను వేగవంతం చేయాలి : కలెక్టర్

చింతలపాలెం : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పంప్ హౌజ్ నిర్మాణం కోసం స్థల సేకరణను వేగవంతం చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అదికారులను ఆదేశించారు. మండల పరిధిలోని వెల్లటూరు రెవెన్యూ పరిధిలో పంప్ హౌజ్ నిర్మాణానికి కావాల్సిన 68.28 ఎకరాల భూమిని శుక్రవారం పరిశీలించారు. ఆయన వెంట హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు, తాసీల్దార్ సురేందర్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

మేళ్లచెర్వు పీహెచ్‌సీ తనిఖీ

మేళ్లచెర్వు : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖాన రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని రకాల మందుల కొరత ఉన్నదని వైద్యాధికారి వేణుగోపాల్‌నాయక్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆయన వెంట తాసీల్దార్ జ్యోతి, ఆర్ఐ వాసుదేవరావు, సూపర్‌వైజర్ రాజ్‌కుమార్, ఎల్‌టీ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

మెడికల్ ఆఫీసర్, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

సూర్యాపేట : విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు గాను మునగాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ఆర్ రవీందర్‌కు కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ శుక్రవారం షోకాజ్ నోటీసులు అందజేశారు. మునగాల పీహెచ్‌సీని తనిఖీ చేసిన ప్పుడు ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరవడాన్ని గుర్తించి నోటీసులు ఇచ్చారు. అదే విధంగా పారిశుధ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన హుజూర్‌నగర్ మండలం వేపల సింగారం పంచాయతీ కార్యదర్శి గిరిజకుమారి, శ్రీనివాసపురం - శేఖర్, మునగాల మండలం తాడ్వాయి - సతీశ్, నడిగూడెం మండలం తెల్లబెల్లి పంచాయతీ కార్యదర్శి విజయకుమారికి నోటీసులు జారీ అయ్యాయి. పర్యవేక్షణ చేయకుండా నిర్లక్ష్యం చేసిన మునగాల మండల ఎంపీఓ భూపాల్ రెడ్డి, మఠంపల్లి -ఆంజనేయులు, నడిగూడెం -దుర్గ ప్రసాద్‌కు నోటీసులు అందాయి.

ఎర్ర జెండాతోనే ప్రజా సమస్యల పరిష్కారం : సీపీఐ

నేరేడుచర్ల, జూలై 19 : ఎర్ర జెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పట్టణంలో శుక్రవారం జరిగిన ఉమ్మడి మండలాల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు, మండల, పట్టణ కార్యదర్శులు ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐటీయూసీ మండలాధ్యక్షుడు ఊదర వెంకన్న, నాయకులున్నారు.

మునగాల పరగణా చరిత్ర మరువలేనిది : వెంకటేశ్వర్లు

మునగాల : భూమి, భుక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మునగాల పరగణాలో జరిగిన అమరవీరుల త్యాగాల చరిత్ర మరువలేనిదని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, రాఘవరెడ్డి, గుండగాని శ్రీను, దేశగాని శ్రీను, అనంతుల మధు, ఉప్పుల ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు

సంఘాలను సక్రమంగా నిర్వహించాలి : శ్రీనివాస్

చిలుకూరు, జూలై 19 : సమభావన సంఘాలను వీఓఏలు సక్రమంగా నిర్వహించాలని ఏపీజీవీబీ చిలుకూరు బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. మండల సమాఖ్య కార్యాలయంలో సమభావన సంఘాల నిర్వహణపై శుక్రవారం ఆయన వీఓఏలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ అశోక్‌రెడ్డి, ఏపీఎం దుర్గా ప్రసాద్, సీసీ కందుకూరి గురుమూర్తి, పాల్గొన్నారు.

పిల్లలమర్రి శివాలయంలో కాశీ అఘోరాల పూజలు

సూర్యాపేట రూరల్, జూలై 19 : పట్టణంలోని పిల్లలమర్రి అతి పురాతన శివాలయాలను కాశీ అఘోరాలు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి, శివాలయ చరిత్రను తెలుసుకున్నారు.

బీఆర్ఎస్‌వీ నాయకుల ముందస్తు అరెస్ట్

ఆత్మకూర్.ఎస్, జూలై 19 : డీఎస్సీ నోటిఫికేషన్ వాయిదా వేయాలని సెక్రటేరియట్ ముట్టడికి బయల్దేరిన బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు వల్లోజు ప్రశాంత్, జిల్లా నాయకులు పసునూరి తిరుమలేశ్‌గౌడ్‌ను శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. నిరుద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్ వారిని మోసం చేస్తుందని ఈ సందర్భంగా ప్రశాంత్ విమర్శించారు.

ఎస్సారెస్పీకి నీటిని విడుదల చేయాలి : వెంకటేశ్

నాగారం, జూలై 19 : ఎస్సారెస్పీకి నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అంబేద్కర్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేరాల వెంకటేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. నీటి విడుదల విషయంలో జాప్యం చేస్తే రైతులు ఒక సీజన్ పంట నష్టపోవాల్సి వస్తుందని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నాగారం, జూలై 19 : మండలంలోని పేరబోయినగూడెం శివారులో బిక్కేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను శుక్రవారం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ రఘువీర్‌రెడ్డి తెలిపారు. అనుమతుల్లేకుండా ఇసుకను తరలిస్తే ఊపేక్షించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ వెంకట్రాములు, సిబ్బంది శేఖర్ తదితరులున్నారు.

పెండింగ్ డీఏలను మంజూరు చేయాలి : టీఎస్ యూటీఎఫ్

నేరేడుచర్ల : పెంచికల్‌దిన్నలో యూటీఎఫ్ సభ్యత్వం అందిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, జూలై 19 : రాష్ట్రం ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో టీఎస్‌యూటీఎఫ్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాయకులు వై. కృష్ణయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, వెంకటనర్సయ్య, శ్రీనయ్య, యాదగిరి, అక్కయ్యబాబు తదితరులున్నారు.

30శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి : టీపీయూఎస్

మోతె, జూలై 19 : ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30శాతం ఫిట్‌మెంట్ ప్రకటించి నూతన పీఆర్సీని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యామా రమేశ్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం ఆయన సభ్యత్వ నమోదు నిర్వహించారు. నాయకులు బైరు తిరుమలేశ్, బట్టిపల్లి సాయికుమార్, సురభి శ్రీధర్, మిర్యాల శంకర్, ఆలె గోవర్ధన్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

అర్వపల్లి, జూలై 19 : పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు దండుగుల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఉల్లెందుల సైదులు ఆధ్వర్యంలో 2024 సంవత్సరానికి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం అర్వపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జ్యోతులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు డి.మహేశ్, గెజిటెడ్ హెచ్‌ఎం ఎం.విజయలక్ష్మి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సీహెచ్.ధర్మయ్య, జి.చంద్రారెడ్డి, జె.పురుషోత్తం, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్మికులు బిక్షాటన

వేతనాలు చెల్లించాలని బిక్షాటన చేస్తున్న కార్మికులు

మోతె, జూలై 19 : మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, వేతనాలు సకాలంలో చెల్లించాలని మండల కేంద్రంలో శుక్రవారం పంచాయతీ కార్మికులు బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర మాట్లాడుతూ డిమాండ్ల అమలుకు గాను చలో హైదరాబాద్ కార్యక్రమానికి సన్నద్ధమవుతున్నామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు బొమ్మగాని వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి నవీల నాగరాజు, సలహాదారులు జలగం తిరుపయ్య, వీరయ్య, పరుశురాములు, వీరారెడ్డి, వెంకట్, నాగయ్య, గురవయ్య, స్కైలాబ్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికురాలికి కుక్క కాటు

మోతె : మండల పరిధిలోని హుస్నాబాద్ గ్రామ పంచాయతీ కార్మికురాలు నాగమణి విధులు నిర్వహిస్తున్న క్రమంలో శుక్రవారం కుక్క కాటుకు గురైంది. మండల జీపీ వర్కర్స్ యూనియన్ కార్మికురాలిని పరామర్శించింది.

లంచం ఇవ్వలేదని కరెంట్ కట్

- విద్యుత్ ఏఈకి బాధితుడి ఫిర్యాదు

ఆత్మకూర్.ఎస్, జూలై 19 : ఆత్మకూర్.ఎస్ మండలం కందగట్ల గ్రామంలో ఒరిగిన విద్యుత్ స్తంభాలను సరి చేసిన తరువాత లంచం ఇవ్వలేదని పొలానికి కరెంట్ కట్ చేశాడని లైన్‌మెన్‌పై ఓ రైతు శుక్రవారం ఏఈకి ఫిర్యాదు చేశాడు. రైతు బొల్లం వీరమల్లు చేసిన ఫిర్యాదు ప్రకారం.. కందగట్ల, తిమ్మాపురం గ్రామాల మధ్య సోలార్ కంపెనీ సమీపంలో వీరమల్లుకు రెండెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇటీవల వర్షాలకు రెండు స్తంభాలు పూర్తిగా ఒరిగి ప్రమాదకరంగా మారాయి. లైన్‌మెన్ వెంకటయ్యకు సమాచారం ఇవ్వగా ఈ నెల 14న సిబ్బందితో వచ్చి మరమ్మతులు చేశాడు. ఆ తరువాత రూ.10వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు వీరమల్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. తాను డబ్బులు ఇవ్వలేనని చెప్పడంతో మరుసటి రోజు పొలానికి విద్యుత్ సరఫరా నిలిపివేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు తెలిపాడు. లైన్‌మెన్ పనికి విసిగి ఏఈ గౌతమ్‌కు రాతపూర్వక ఫిర్యాదు చేసి న్యాయం చేయాల్సిందిగా కోరినట్లు వీరమల్లు పేర్కొన్నారు.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : ఏఈ

ఈ విషయమై ఆత్మకూర్.ఎస్ మండల ఏఈ గౌతమ్‌ను వివరణ కోరగా.. విచారణ జరిపి జేఎల్ఎంపై చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ సిబ్బందికి నగదు ఇవ్వొద్దని ఆయన సూచించారు. ప్రభుత్వానికి చెల్లించే లావాదేవీలను డీడీ రూపంలో మాత్రమే తీసుకుంటామని వెల్లడించారు.

దడువాయిల సమస్యలను పరిష్కరించాలి : బీఆర్‌టీయూ

బొడ్రాయిబజార్, జూలై 19 : మార్కెట్ దడువాయిల సమస్యలను పరిష్కరించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ, యూనియన్ అధ్యక్షుడు నూకల మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. యూనియన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దడువాయిలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, షెడ్యూల్ జాబితాలో చేర్చాలని, సాధారణ మరణానికి రూ.5లక్షలు బీమా వర్తింపజేయాలని కోరారు. యూనియన్ కార్యదర్శి ఎల్గూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రేగట్టి సందీప్, కోశాధికారి శ్రీనివాస్, నాయకులు కందుల రాఘవులు, భూపతి శంభులింగం, ఇమామ్, నాగేందర్, లింగస్వామి, వెంకటరత్నం, రాజు, సందు శ్రీను, మాదంశెట్టి శ్రీను, ఎస్‌కె.రఫీ తదితరులు పాల్గొన్నారు.

బధిరుల పాఠశాలకు ఆర్థికసాయం

సూర్యాపేటరూరల్, జూలై 19 : స్థానిక అపూర్వ బధిరుల పాఠశాలకు జిల్లా కేంద్రానికి చెందిన సాయిదుర్గ పీవీసీ పైప్స్ ఇండస్ట్రీ యజమాని బొజ్జ శ్రీనివాస్ శుక్రవారం రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. కుటుంబ సభ్యులు శ్రీకర్, మునిత, శ్రీనిత్య ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

గరిడేపల్లి, జూలై 19 : మండల కేంద్రంలోని తుంబాయిగడ్డ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జంపాల అనిల్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అందించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, హెచ్‌ఎం బంధం వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు చిలకరాజు శ్రీను, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి : డీఈఓ

నాగారం ప్రాథమిక పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న డీఈఓ అశోక్ కుమార్

నాగారం, జూలై 19 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని డీఈఓ అశోక్‌కుమార్ అన్నారు. మండల ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు రాందాస్ నాయక్, భాస్కర్, రేజీనా, ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- మండల ప్రత్యేకాధికారి జగదీశ్వ